సామాజిక సేవలో శ్రీ వాసవి విద్యార్థులు

(విన్యాస, మచిలీపట్నం): శ్రీ వాసవి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ లో గల స్టూడెంట్స్ ఆక్టివిటీ సెంటర్, ఎన్ ఎస్ ఎస్ సెల్ ఆధ్వర్యంలో నందమూరు గ్రామ సచివాలయం వద్ద సోమవారం ఉదయం 10:30 నిమిషములకు ముఖ్య చలివేంద్రం ను గ్రామ సర్పంచ్ వరసా సరసింహారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ కాకి సుమార్ బాబు, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ దోసపాటి బాబా, ప్రిన్సిపాల్ డా. వి. రాజా రమేష్, స్టూడెంట్స్ ఆక్టివిటీ సెంటర్ కోఆర్డినేటర్ ఎన్. అనిల్ కుమార్, ఎన్.యస్.యస్ ప్రోగ్రాం ఆఫీసర్ టి వి ఎస్ ఎ సతీష్ కుమార్ కొల్లా, ఎన్.యస్.యస్ విభాగం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. పది వారం రోజులు కొనసాగుతుందని కళాశాల యాజమాన్య సభ్యులు తెలియజేశారు.